ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.07.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వ్యవసాయ భూమి వున్న ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసేందుకు తెచ్చిన పంట రుణ మాఫీ పథకం – అమలుకు ప్రభుత్వం ఈరోజు మార్గదర్శకాలను జారీ చేసింది.
2. రైతు భరోసాకు రైతుల అర్హతపై అభిప్రాయాలు సేకరిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామన్నారు.
3. మొక్కలు నాటే కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమమే కాదని, భావి తరాలను కాపాడుకునేందుకు ఉద్దేశించిన ప్రజల కార్యక్రమమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం పొందేందుకు ఉద్దేశించిన ఆన్ లైన్ ప్రక్రియ ఈరోజు నుంచి ప్రారంభమైంది.

CROP LOANS

తెలంగాణాలో వ్యవసాయ భూమి వున్న ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసేందుకు గాను అమల్లోకి తెచ్చిన పంట రుణ మాఫీ పథకం – 2024కి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మార్గదర్శకాలను జారీ చేసింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న స్వల్పకాలిక రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. 2018 డిసెంబర్ 12 న గానీ, ఆ తరువాత గానీ మంజూరైన లేదా పొడిగించిన రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. అలాగే 2023 డిసెంబర్ 9 వరకు బకాయిలున్న రుణాలకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకు పంట రుణ మాఫీ అవుతుంది. వ్యవసాయ కమిషనర్, అలాగే వ్యవసాయ డైరెక్టర్ ఈ పథకం అమలు చేస్తారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ – NIC హైదరాబాద్ విభాగం ఈ పథకంలో భాగస్వామిగా వ్యవహరిస్తుంది. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు ప్రకటించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, వ్యవసాయాభివృద్ధిని పెంపొందించేందుకు, రైతుల సంక్షేమానికి మెరుగైన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పంట రుణ మాఫీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని ఆయన వివరించారు.

PN

RYTHU BAROSA

అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని హన్మకొండ కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రి వర్గం సంఘం రైతు భరోసా అమలుపై ఉమ్మడి జిల్లా రైతులతో పాటు, ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ – ఈ అంశంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్కలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

PTC/HNK

PONNAM

భవిష్యత్ తరాల ఆరోగ్యం, సంక్షేమం కోసం మొక్కలు నాటడం ఎంతో అవసరమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లో ఈరోజు శాతవాహన విశ్వవిద్యాలయంలో జరిగిన వనమహోత్సవంలో ఆయన మాట్లాడుతూ... నగరంలో ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు, ప్రాధాన్యత కలిగిన ఇతర మొక్కలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ మొక్కలను కాపాడుకోవలసిన అవసరం వుందని, మొక్కలు నాటడం అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్ తరాలను కాపాడుకోవడానికి చెందిన ప్రజా కార్యక్రమని చెప్పారు.

PTC/KMN

సీతక్క

అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు నర్సరీ నుండి మెరుగైన పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా  మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లో ఈ రోజు నుండి జరగనున్న “అమ్మ మాట అంగన్ వాడి బాట” కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని మహమ్మద్ గౌస్ పల్లిలో మంత్రి ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీ

కేంద్రాలను పరిశీలించి చిన్నారులకు సంబంధించిన ఆట వస్తువుల కిట్లను వారికి సంబంధించిన పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పుస్తకాలను మంత్రి పరిశీలించారు.

పిటిసి హనుమకొండ

SKILLS DAY

స్కిల్ ఇండియా పథకం ద్వారా ఇప్పటివరకు కోటీ 46 లక్షల మంది లబ్ది పొందారని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక శాఖా మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నైపుణ్యాభివృద్ధి శాఖ ఏర్పడ్డ పదేళ్లలో సాధించిన విజయాల ఆధారంగా మరిన్ని సమగ్రమైన పథకాలను రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేలా ఈ పథకాలు దోహద పడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

ICAR-DAY

రెండు రోజుల పాటు జరిగే భారత వ్యవసాయ పరిశోధన మండలి – ICAR – వ్యవస్థాపక, సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం ఈరోజు ఢిల్లీలో ప్రారంభమైంది. వ్యవసాయం, సంబంధిత రంగాల సాంకేతిక పరిజ్ఞానంపై గురించి అవగాహన కల్పించేందుకు మొదటి రోజున పాఠశాల విద్యార్థులను నిర్వాహకులు ఆహ్వానించారు. వ్యవసాయ రంగంలోని ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను విద్యార్థులు తిలకించారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రేపు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.

NSD

GHMC

హైదరాబాద్ నగరంలో తిరుగుతున్న స్వచ్ఛ ఆటోల హాజరుపై దృష్టి సారించాలని GHMC కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు. స్వచ్ఛ ఆటోల గైర్ హాజరును నోట్ చేసి, వాటి సమయబద్ధతను రికార్డు చేయాలని సూచించారు. స్వచ్ఛ ఆటోలు వ్యాపార ప్రాంతాల్లో చెత్తను రాత్రి పూట సేకరించేలా చూడాలని కమిషనర్ – అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నమూనాను తయారు చేసే బాధ్యతను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి అప్పగించారు.

PN

ACCIDENT

ఆంధ్రప్రదేశ్ లో ధర్మవరం వెళుతున్న ఆర్.టి.సి బస్సు – మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో జాతీయ రహదారిపై భూరెడ్డిపల్లి జంక్షన్ వద్ద  ఈ తెల్లవారుజామున ఒక ట్రక్కును ఢీకొన్న ఘటనలో 15 మంది ప్యాసింజర్లు గాయపడ్డారు. అతి వేగంగా వెళుతున్న బస్సు ట్రక్కును ఢీకొని మంటల్లో చిక్కుకున్నదని పోలీస్ సూపరింటెండెంట్ జానకి చెప్పారు.

STRINGER/MBBN

CMRF

ముఖ్యమంత్రి సహాయ నిధి పొందేందుకు ఉద్దేశించిన ఆన్ లైన్ పోర్టల్ ను ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది. ఈ నిధి దుర్వినియోగం కాకుండా, అర్హులైన లబ్దిదారులకు చేరుకునేందుకు ఈపోర్టల్ ను ఏర్పరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈ ప్రక్రియ - ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అవసరమైన ఆర్థిక సహాయం పొందేందుకు దోహద పడుతుంది. బాధితులు సమర్పించిన ధ్రువపత్రాల చెల్లుబాటును ఈ ప్రక్రియ ద్వారా పరిశీలిస్తారు. స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి పొందిన సిఫార్సు పత్రాలను, బ్యాంకు ఖాతా నెంబర్ ను, కూడా ఈ

పోర్టల్ అప్ లోడ్ చేయవలసి వుంది. తదనంతరం ఈ ధరఖాస్తును ఆసుపత్రి ధ్రువీకరించాక, ప్రభుత్వం ఆమోదం తెలుపుతుంది.

PN

WEATHER

నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో అతి భారీ వర్షాలు కురియవచ్చుని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం వుంది. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. కాగా, గత 24 గంటల్లో మంచిర్యాల జిల్లాలో అతి భారీ వర్షాలు కురిశాయి. జోగులాంబ గద్వాల్, భూపాలపల్లి, మహబూబ్ నగర్, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిశాయి.

PN

ICAI

హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో రేపటి నుంచి 2024 కృత్రిమ మేధా నూతన ఆవిష్కరణ సదస్సును భారత చార్టెడ్ అకౌంటెంట్స్ ఇన్స్టిట్యూట్ నిర్వహిస్తోంది. కృత్రిమ మేధపై రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు, పరిశ్రమల రంగంలో తెస్తున్న విప్లవాత్మక మార్పులు, వృత్తి నిపుణులకు కల్పిస్తున్న సాధికారత తదితర అంశాలపై చర్చిస్తారని ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

PN

AIR FORCE

ఎయిర్ కమోడర్ హృషికేశ్ జగన్నాధ్ పాజే ఈరోజు బేగంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ కేప్టెన్ మనీష్ కుమార్ స్థానంలో ఆయన ఈ

పదవిని చేపట్టారు. 1995 ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫ్లయింగ్ బ్యాచ్ కి చెందిన జగన్నాధ్ పాజే అధికారిక గుర్తింపు పొందిన ఫ్లయింగ్ ఇన్ స్పెక్టర్ కాగా, ఆయన ప్రతిభా సేవలకు గాను రాష్ట్రపతి వాయుసేన పతకం ప్రదానం చేశారు.

PN

రాజన్న సిరిసిల్ల

రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను ఈరోజు అరెస్టు చేసినట్టు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ - సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి సంపత్, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారానికి చెందిన అల్లిపు పరశురాంలు రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లోని దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

**CROP LOANS:** The State government today issued guidelines for waiving crop loan up to .2 lakh rupees to every farmer owning land in Telangana. The crop loan waiver scheme-2024 is applicable for short term crop loans availed by farmers from their branches of Scheduled Commercial Banks, Regional Rural Banks and District Co-operative Central Banks in the State. The scheme is applicable to loans sanctioned or renewed on or after December 12, 2018 and crop loans outstanding as on December 9, 2023. Under this scheme, each farmer’s family is eligible for crop loan waiver up to 2 lakh rupees. The Commissioner and Director of Agriculture has been designated as the implementing authority for the scheme while National Informatics Center (NIC) at Hyderabad will be the partner responsible for this scheme. According to Agriculture Secretary Raghunandan Rao

the State government is committed to making agriculture profitable and sustainable. He said the government has identified crop loan waiver as an urgent investment to strengthen the rural economy, promote agricultural development and improve the welfare of farmers. PN 15

**ICAR- DAY:** The two-day long Foundation and Technology Day of Indian Council of Agricultural Research (ICAR) began in New Delhi today. On the first day today, school students were invited to get knowledge about agriculture and allied technologies. The students also saw an exhibition organised on the occasion based on Agri-innovations and technologies. Union Minister of Agriculture and Farmers Welfare, Shivraj Singh Chouhan will officially inaugurate the foundation day event tomorrow in the presence of Ministers of State for Agriculture and Farmers Welfare Bhagirath Choudhary and Ram Nath Thakur. NSD 8

**SKILLS DAY:** Union Minister for Skill Development and Entrepreneurship Jayant Chaudhary has said that under 'Skill India Scheme' over one crore 46 lakh people have been skilled till date. Addressing the World Youth Skills Day programme in New Delhi today, Chaudhary said learning from the achievements in the last 10 years of formation of Ministry will make more inclusive Schemes so that it can contribute in the journey of India as a Developed Nation in 2047. The Minister said, the theme of this year is peace and development. NSD 7

**ICAI:** The Institute of Chartered Accountants of India (ICAI) is organising the AI Innovation Summit – AIS 2024 at Shilpakala Vedika in Hyderabad from tomorrow. The two-day conference will delve into the world of Artificial Intelligence and discover how cutting-edge technologies are revolutionizing industries, empowering professionals, and reshaping the way we work, the Institute said in a release today. The theme of the conference is "Transforming Accounting, Audit, Tax, and Governance" which reflects ICAI's commitment to explore the transformative potential of artificial intelligence in these critical domains. PN 8

**PROTEST:** Backward Class Janasabha President Rajaram along with other activists were arrested today while attempting to besiege the Secretariat along with

BC Janasabha activists. In accordance with promises made by the Congress party during the election, Backward Class Welfare Association National President Krishnaiah and BC Janasabha President Rajaram called for a "Chalo Secretariat" protest. Their demands included filling two lakh jobs, releasing a job calendar, issuing a notification for a Mega DSC, increasing Group 2 and 3 posts, postponing the DSC exams, and adopting a 1:100 ratio for calling candidates for the Group-1 Main exam. BC Janasabha workers attempting to enter the Secretariat were detained by the police. Speaking on the occasion, Rajaram Yadav demanded postponement of the DSC exam and warned Chief Minister Revanth Reddy's house would be besieged if the DSC was not postponed. SDP 12

**WEATHER:** Heavy to very heavy rain is likely to occur at isolated places in Nizamabad, Vikarabad, Sangareddy, Medak, and Kamareddy districts of Telangana during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report today that heavy rain is likely to occur at isolated places in Telangana during the next five days. Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in many or a few districts of the State during the same period. The southwest monsoon has been active throughout the state. Heavy to very heavy rainfall occurred at isolated places in Mancherial District and heavy rainfall occurred at isolated places in Jogulamba Bhupalpally, Mahabubnagar, Vikarabad, and Hyderabad districts of Telangana during the last 24 hours. PN 11

**GHMC:** GHMC Commissioner, Amrapali Kata today instructed officials to focus on attendance of Swachh Autos plying the city roads. The Commissioner directed Zonal Commissioners to maintain absentee details of Swachh Autos and ensure that they adhere to timetables. In a teleconference, the Commissioner directed officials to ensure that Swachh Autos collect garbage from commercial areas only at night. Serilingampally Zonal Commissioner, Upender Reddy has been charged with the task of developing a sanitation role model. Additional Commissioner

(UCD) was also directed to review parking rates in cinema theatres. Illegal constructions will also be a priority for the senior officials. PN 9

**AIR FORCE:** Air Commodore Hrushikesh Jagannath Page assumed command as Air Officer Commanding of Air Force Station Begumpet today, succeeding Group Captain Manish Kumar. Air Commodore Jagannath Page was commissioned into the Flying branch of the Indian Air Force in 1995 and is a Qualified Flying Instructor. For his meritorious service, he was awarded the Vayu Sena Medal by the President of India. PN 7

**PONNAM:** Minister Ponnam Prabhakar emphasized the importance of planting saplings to ensure the health and well-being of future generations. Participating in the Vanamahotsavam program at Satavahana University in Karimnagar today, the Minister announced that fruit-bearing and other essential plants would be provided to every household in the town. He stressed on responsibility of protecting plants and said a target of 43 lakh plants has been set for the districts. Minister Prabhakar tree planting program is not just a government initiative but a people's program aimed at protecting the future generation and a social responsibility. PTC/KMN8

**ACCIDENT:** As many as 15 passengers sustained injuries after a bus bound for Dharmavaram in Andhra Pradesh rammed into a carrier truck on National Highway 44 Bureddypally junction near Jadcherla in Mahabubnagar district the wee hours of today. According to the Superintendent of Police Janaki, the bus moving at a high speed caught fire right after the collision. She said the bus and the carrier truck were going in same direction when the truck driver took a sudden U-turn towards Mahabubnagar. There were 36 passenger onboard the bus going from Hyderabad to Dharmavaram and no casualties have been reported from the incident. STRINGER/MBBN 9

**CMRF:** The State Government (Congress Govt.) today launched an online application portal for the Chief Minister's Relief Fund (CMRF). The initiative is to prevent misuse of funds and ensure that they reach the deserving beneficiaries. The process announced by Chief Minister Revanth Reddy aim to streamline process of providing financial assistance to those in need. The process will help

verify the accuracy of the certificates submitted by the victims and ensure that funds are allocated to the right recipients. Applicants are required to upload their recommendation letters from local representatives, along with their bank account details, on the website. The application will then be forwarded to respective hospitals for confirmation before approval. PN 10

**RYTHU BAROSA:** The State government is speeding up the implementation of the Rythu Bharosa scheme which provide financial assistance to farmers. As part of seeking opinions of farmers and farmers' associations on the implementation Rythu Barosa ministerial sub-committee is also considering suggestions and feedback from farmers. A workshop on farmer assurance was held in Hanumakonda today. The workshop was attended by Deputy CM Bhatti Vikramarka and Ministers Tummala Nageswara Rao, Ponguleti Srinivasa Reddy, Sridhar Babu, and Komati Reddy Venkat Reddy. Speaking on the occasion Deputy CM Bhatti Vikramarka stated that all opinions gathered from farmers during the Rythu Bharosa conference will be compiled and considered. A discussion will also taken up in the Assembly on the subject. The government will take into account all suggestions and make decisions based on the feedback received. PTC/HNK 12

**HEADLINES**

1. The State government issues guidelines for waiving crop loan up to .2 lakh rupees to every farmer owning land in Telangana.
2. Deputy Chief Minister Bhatti Vikramarka says all opinions to be gathered from farmers during the Rythu Bharosa on the eligibility.
3. BC Welfare Minister Ponnam Prabhakar tree planting program is not just a government initiative but a program aimed at protecting the future generation.
4. Chief Minister's Relief Fund application submission goes online from today